# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.16.05.2018.**

**రాత్రిపూట దోపిడీలకు పాల్పడిన ఆరుగురు నిందితులు మరియు మోటారు సైకిళ్ళ నేరస్థుడి అరెస్ట్**

***నిందితుల వద్ద నుండి 3 ఆటోలు, 4 మోటారు సైకిళ్ళు, 3 సెల్‌ఫోన్‌లు రూ.91,500/-ల***

***చోరీ సొత్తు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు మరియు పాత నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.16.05.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధి రాజీవ్‌గాంధీ పార్కు సమీంలో ఇద్దరు వ్యక్తులను, టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి మిల్క్ ప్రాజెక్ట్ సమీపంలో ముగ్గురు వ్యక్తులను, భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధి స్వాతీ థియేటర్ సమీపంలో ఒక వ్యక్తిని మరియు పండిట్ నెహ్రూ బస్టాండ్ దగ్గర ఒక వ్యక్తిని మొత్తం-7 నిందితులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. అదుపులోకి తీసుకున్న నిందితులు రాత్రి సమయాల్లో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్ళే వారిని అడ్డగించి వారిని బెధిరించి కొట్టి, వారి వద్ద ఉన్న నగదు, సెల్‌ఫోన్‌లను దోపిడీ చేసినట్లు మరియు మోటారు సైకిళ్ళు దొంగిలించినట్లు వెల్లడి కావడంతో ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 3 ఆటోలు, 3 సెల్‌ఫోన్‌లు, 4-మోటారు సైకిళ్ళు మరియు 1500/-ల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

⇨ **<u>రాజీవ్ గాంధీ పార్క్ సమీపంలో పట్టుబడిన ఇద్దరు దోపిడీ నేరస్తులు :</u>**

జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ కొర్రాయి సాయికృష్ణ (21), భవానీపురం శివాలయం వీధికి చెందిన బీటెక్ చదివే ఎం.డి.ఆరీఫ్ (21) చెడు వ్యసనాలకు బానిసలైన ఇద్దరు స్నేహితులు సులబంగా డబ్బు సంపాదించడానికి దోపిడీలను మార్గంగా ఎంచుకున్నారు. ఈ క్రమంలో రాత్రి సమయంలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్ళే వ్యక్తులను అడ్డగించి వారి బెదిరించడం లేదా వారిని కొట్టి వారి వద్ద నుండి నగదు మరియు సెల్‌ఫోన్‌లను దొంగిలించడం జరిగింది. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన సిసిఎస్ పోలీసులు వీరి వద్ద నుండి రూ.500/-ల నగదు, ఒక సెల్‌ఫోన్ మరియు నేరాలకు ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

⇨ **<u>మిల్క్ ప్రాజెక్ట్ సమీపంలో పట్టుబడిన ముగ్గురు దోపిడీ నేరస్థులు :</u>**

రామరాజ్యనగర్ కబేళా సెంటర్‌కు చెందిన పాత మోటారు సైకిల్ నేరస్థుడు గాదె రాజేష్ (24) ఆటో డ్రైవర్. ఇతనికి రామరాజ్య నగర్‌కు చెందిన కూలిపనులు చేసే తిరుమలకొండ రామకృష్ణ అలియాస్ బాబు (23) మరియు రామరాజ్యనగర్‌కు చెందిన కూలిపనులు చేసే ఇర్ల నాగరాజు అలియాస్ నాగి (23)లు స్నేహితులు. ముగ్గురు కలసి రాత్రి సమయంలో మద్యానికి అలవాటుపడిన ముగ్గురు నిందితులు రాత్రి సమయాల్లో నిర్మానుష్య ప్రదేశాల్లో కాపు కాసి ఒంటరిగా వెళ్ళే వారిని కొట్టి వారి వద్ద నుండి నగదు సెల్‌ఫోన్‌లు దోపిడీ చేయడం జరిగింది. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన సిసిఎస్ పోలీసులు వారి వద్ద నుండి ఒక సెల్‌ఫోన్, రూ.600/-ల నగదు మరియు నేరానికి ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

⇨ **<u>స్వాతీ థియేటర్ సమీపంలో పట్టుబడిన ఒక దోపిడీ నేరస్థుడు:</u>**

వైఎస్ఆర్ కాలనీకి చెందిన డిప్లమో మెకానిక్ చదువుతున్న కంచిపాటి సంతోష్‌కుమార్ (19) రాత్రి సమయాల్లో రోడ్లపై సంచరిస్తూ నిర్మానుష్య ప్రదేశాల్లో ఒంటరిగా వెళ్ళే వ్యక్తులను బెదిరించి వారి వద్ద నుండి నగదు మరియు సెల్‌ఫోన్‌లు దోపిడీ చేయడం జరిగింది. ఈ నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి ఒక సెల్‌ఫోన్ మరియు రూ.400/-ల నగదు మరియు నేరానికి ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

⇨ **<u>పార్కింగ్ చేసిన మోటారు సైకిళ్ళ చోరీలకు పాల్పడిన అంకుళ్ళు శ్రీనివాసరావు అరెస్ట్ :</u>**

కంకిపాడు విజయలక్ష్మీ థియేటర్ సమీపంలో నివసించే అంకుళ్ళు శ్రీనివాసరావు (21) పాత నేరస్థుడు. గతంలో మోటారు సైకిళ్ళ దొంగతనం కేసులో సిసిఎస్ పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది. చెడు వ్యసనాలకు అలవాటుపడిన నిందితుడు తన పాత నేరప్రవృత్తిని మార్చుకోకుండా మోటారు బైక్ చోరీలకు పాల్పడ్డాడు. ఈ క్రమంలో ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి ఒక మోటారు సైకిల్, నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక మోటారు సైకిల్, పమిడి ముక్కల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక మోటారు సైకిల్ మరియు పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక మోటారు సైకిల్ మొత్తం 4 మోటారు సైకిళ్ళను దొంగిలించడం జరిగింది. నిందితుడి గురించి సిసిఎస్ పోలీసులకు అందిన పక్కాసమాచారం ఇతన్ని ది.16.5.18న పండిట్‌నెహ్రూ బస్‌స్టేషన్ సమీపంలో అరెస్ట్ చేసి, రూ.90,000 విలువ కలిగిన నాలుగు మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --